**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



EL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ మంగళవారం 17 జూన్ 2025 పేజీలు : 7 వేల : 2.00


## ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన




తెలంగాణ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను అందించేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఆరు ప్రముఖ ఎన్జీవోలతో విద్యాశాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలు ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగాయి. నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్ దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ వంటి ప్రసిద్ధ సంస్థలు ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు ఉచితంగా సేవలు అందించేందుకు ముందుకొచ్చాయి. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది పాఠశాలల్లో అత్యాధునిక ఎడ్-టెక్ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో విజయవంతంగా తమ కార్యక్రమాలను అమలు చేసిన ఈ సంస్థల భాగస్వామ్యంతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి అనేక సంస్థలు ముందుకొస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సీఈవో జగదీశ్ బాబు, ప్రజ్వల ఫౌండేషన్ డాక్టర్ సునీతా కృష్ణన్, ఫిజిక్స్ వాలా కో-ఫౌండర్ ప్రతీక్ మహేశ్వరి, ఖాన్ అకాడమీ ఇండియా ఎండీ స్వాతి వాసుదేవన్, పైజామ్ ఫౌండేషన్ ఫౌండర్ షోయబ్ దార్, ఎడ్యుకేట్ గర్ల్స్ సీఈవో గాయత్రి నాయర్, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించినందుకు కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతిని సీఎం రేవంత్ అభినందించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో సర్జరీ చేయించుకొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆధునిక సదుపాయాలు, అనుభవం ఉన్న వైద్యులు, సేవా దృక్పథం ఉన్న సిబ్బంది ఉన్నారని తెలిపారు. కాగా, పమేలా సైనస్, శ్వాస సమస్యలతో ఇబ్బంది పడుతుండగా, ఆమెకు వైద్యులు ఎండోస్కోపీ నాసల్, సెప్టోప్లాస్టీ సర్జరీలు చేశారు.

## రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న భూసమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం



తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న భూసమస్యలను ఆగస్టు 15వ తేదీకల్లా పరిష్కరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ఆదివారం మంత్రి పొంగులేటి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుంచి రాష్ట్రంలోని 561 మండలాల్లోని 7,578 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, 4.61 లక్షల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ సదస్సులను 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మానవతా దృక్పథంతో పరిష్కార మార్గం చూపాలని అధికారులను కోరారు. పదేళ్లలో రైతులు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని, వాటన్నింటినీ పరిష్కరించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతోనే సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని, ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి రైతులకు మేలు చేసే బాధ్యత అధికారులదేనని చెప్పారు.

## ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించిన ప్రణవ్



**-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్...**
**-ధర్మరాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారుల ఆనందం...**
**-ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు...**

హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారులకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పట్టాల పంపిణీ చేశారు. తదుపరి పైలెట్ ప్రాజెక్టుగా ధర్మరాజ్ పల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు ప్రభుత్వం ఇళ్ళు ఇచ్చి ఆదుకుందని అన్నారు. గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాటఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను అందజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. పదేళ్లుగా ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## వేములవాడ పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు



వేములవాడ పట్టణంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల పై ఆయన స్పందిస్తూ సోమవారం మీడియాతో మాట్లాడారు. అభివృద్ధిలో భాగంగా పట్టణంలో రోడ్ల విస్తరణ పనులను ప్రారంభించామని, ఈ క్రమంలోనే పట్టణంలో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రస్తుతానికి అమర వీరుల స్తూపం నుండి రాజన్న ఆలయం ముందు వరకు 80 ఫీట్స్ రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయని అన్నారు. నవంబర్ 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 8 మంది మంత్రుల సమక్షంలో రూ. 76 కోట్లతో ఆలయ విస్తరణ, రూ.47 కోట్లతో రోడ్డు వెడల్పు కోసం, 35 కోట్లతో అన్న సత్ర నిర్మాణం కోసం శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 50 కోట్లు, 25-26 బడ్జెట్లో రూ.100 కోట్లు రాజన్న ఆలయ, పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించారని, ఆలయం, పట్టణం సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామని, గత ప్రభుత్వం వలే కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా పనులు ప్రారంభం చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్షేత్ర స్థాయిలో అభివృద్ధి జరుగుతుందని, రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల్లో విస్తరణ చేయడం కోసం శృంగేరి పీఠానికి 4 సార్లు వెళ్లి వారి సూచనలు సలహాలు తీసుకొని ఆలయ అభివృద్ధి పై ముందుకు వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. భవిష్యత్తులోను రాజన్న ఆలయానికి నిధులు వెచ్చించి, ఈ రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే రాజన్న భక్తులకు మెరుగైన వసతులు శీఘ్రదర్శనం కలిగేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భక్తులకు పట్టణ వాసులకు ఇబ్బంది తలెత్తకుండా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

# తీరిన బస్ ప్రయాణికుల కష్టాలు



**బస్ సేవలు ప్రారంభించిన తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత నర్సింహా రెడ్డి**

**కొడిమ్యాల:జూన్ 16 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

వేములవాడ బస్ డిపో నుండి కోడీమ్యాల అంగడి బజార్ మీదుగా కొత్తగా ఏర్పాటు చేసిన బస్ సర్వీస్ ఈరోజు నుండి ప్రారంభమైంది. కొంతకాలంగా ఈ మార్గంలో బస్ సదుపాయం లేక ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటుండగా, వేములవాడ బస్ డిపో మేనేజర్ శ్రీనివాస్ గారిని గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత-నర్సింహారెడ్డి కోరగా, ఆయన స్పందించి బస్ సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ బస్ ప్రతి రోజు ఉదయం వేములవాడ నుండి నల్గొండ, రామకృష్ణపురం మీదుగా మోడల్ స్కూల్ వద్ద ఆగి, కోడీమ్యాల అంగడి బజార్ వద్దకు9.30 చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణం సాయంత్రం 4:30కు ఉంటుంది. ఈ రెండు ట్రిపులు గ్రామ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులకు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఈ బస్ సర్వీసు ప్రారంభ కార్యక్రమంలో కోడీమ్యాల తాజా మాజీ సర్పంచ్ శ్రీమతి ఏలేటి మమత నర్సింహారెడ్డి గారు, వేములవాడ డిపో అధికారి శ్రీనివాస్ గారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అకినిపెల్లి నరేష్, మార్గం చిరంజీవి, అంకం శ్రీను, తిరుపతి, కొత్తూరి మహేష్, కంచర్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల నుంచి హర్షధ్వానాలు వెల్లువెత్తాయి

## గ్రీవెన్స్ బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్



**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం. అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు.**

**జగిత్యాల జిల్లా: జూన్ 16 మన వార్త ప్రతినిధి (తొవిటి వెంకటస్వామి)**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# బిజెపి పాలనపై రచ్చబండ కార్యక్రమం



**గజ్వేల్ జూన్ 16 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి లో సోమవారం బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన గురించి ప్రజలకు వివరించే రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా హాజరైన బీజేపీ ఓబీసీ మోర్చ గీతా సెల్ రాష్ట్ర కో కన్వీనర్, సిద్దిపేట జిల్లా ఓబీసీ ఇంచార్జ్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్,సిద్దిపేట జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత దేశం బీజేపీ ప్రభుత్వ పాలనలో పురోగమిస్తుందని,బీజేపీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించే రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జయ కేతనం ఎగురవేస్తుందని, ధీమా వ్యక్తం చేశారు, బీజేపీ ద్వారానే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమని భారత దేశం బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచ దేశాల సరసన నిలిచే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తిరుపతి, ఈశ్వర్ , చంద్రం,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం...



**ఇల్లంతకుంట జూన్ 16 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని వంతడుపుల గ్రామం ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో భాగంగా సోమవారం రోజున సామూహిక అక్షరాభ్యాసం,వెల్కమ్ డే ల కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు స్వప్న రాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న రాణి ముందుగా సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి టెంకాయ కొట్టి సామూహిక అక్షరంభ్యాసంలో భాగంగా పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు తన ఒడిలో కూర్చోబెట్టుకొని అక్షరాభ్యాసం చేయడం జరిగింది. అనంతరం వెల్కమ్ డే లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల కృత్యాలతో పాఠశాల వైపు ఆకర్షితులను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత,అంగన్వాడి ఉపాధ్యాయులు,పద్మశ్రీ,విజయలక్ష్మి,చిన్నారి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## స్మశాన వాటిక సమస్యలపై కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో సమావేశం..



**మల్కాజిగిరి జిల్లా, జూన్ 16 (మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**

అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్‌లో ఉన్న హిందూ స్మశాన వాటిక సమస్యలపై కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ స్మశాన వాటికలో నెలకొన్న ప్రధాన సమస్యలను సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా: వర్షపు నీటి నిల్వల వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు,రహదారి సదుపాయాల లోపం,శుద్ధి పనుల లోపాలు,మౌలిక సదుపాయాల కొరత వంటి అనేక అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ప్రతిపాదిత అంశాలపై పూర్తి అవగాహన ఏర్పరచుకుని, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం జరిపి వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,శ్మశాన కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు. ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ అన్నారు.

# బీజేపీ పరిపాలన పై కుకునూర్ పల్లి మండలంలో రచ్చబండ కార్యక్రమం



**గజ్వేల్ జూన్ 16( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

వికసిత్ భారత్ 11 సంవత్సరాల పాలన పూర్తి చేసిన సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు గజ్వేల్ నియోజకవర్గం కుక్కునూరుపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి మరియు మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాకూరి కుమార్ స్వామి ఆధ్వర్యంలో మేదినీ పూర్ గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర గీతా సెల్ కో కన్వీనర్ రాగుల కిరణ్ కుమార్ గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి గర్నేపల్లి కృష్ణమూర్తి హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజల సంక్షేమం కోసం చేసిన కార్యక్రమాలు గ్రామస్తులు వివరించడం జరిగింది. అనంతరం అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ దూర దృష్టితో మూడు నెలల బియ్యం ఏకకాలంలో ఇవ్వడం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని అన్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గ్రామంలో అందే విధంగా కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల జనరల్ సెక్రెటరీ దాసరి స్వామి, పాప గౌని సదానంద గౌడ్, ఉపాధ్యక్షులు బోనాల రాజు, బూత్ అధ్యక్షులు నంగి కనుకయ్య, మేధునిపూర్ మాజీ సర్పంచ్ బోయిన రాములు కార్యకర్తలు బూరుగు యాదగిరి, శేఖర్, బూరుగు నారాయణ, బోయిన నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## జిహెచ్ఎంసి కమిషనర్‌తో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశం ౹ అనేక అభివృద్ధి అంశాలపై వినతి పత్రం అందజేశారు..



**మల్కాజిగిరి జిల్లా, జూన్ 16 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని):** మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ఉన్న సమస్యలు,అవసరాలను జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్. వి.కర్ణన్ ని కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గానికి చెందిన అనేక సమస్యలను కమిషనర్ కి వివరించారు. ముఖ్యంగా:ఆల్వాల్ కొత్త చెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద మహనీయుల విగ్రహాలు ఏర్పాటుచేయడం. మల్కాజిగిరి నియోజకవర్గానికి ప్రత్యేక క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేయడం. మచ్చ బొల్లారం డివిజన్ రైల్వే బజార్ సమీపంలోని కొత్తబస్తీ రైల్వే టన్నెల్ నాలా వెడల్పు చేయడం ౹ దీనికి సంబంధించిన హైడ్రాలిక్ రిపోర్ట్ అందజేత. అశోక్ నగర్, మౌలాలిలో ప్రశాంత్ నగర్, వినాయక్ నగర్ లో దీనదయాళ్ నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్ లో వసంతాపురి కాలనీల్లో వార్డు కార్యాలయాలను ప్రజలకు అందుబాటులోకి తేవడం. నేరెడ్మెట్ ఆర్కేపురంలో ఆర్ యు బి ,ఆర్ఓబి నిర్మాణం చేపట్టడం. సీఆర్ఎంపీ రెండవ దశ రోడ్ల అభివృద్ధి. ముఖ్య జంక్షన్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టడం. ఆల్వాల్ లో ఫైర్ స్టేషన్, మల్కాజిగిరి ఆర్కే నగర్‌లో సబ్ స్టేషన్ పనులు ప్రారంభించడం. వరద నియంత్రణ చర్యలుగా బండ చెరువు నుండి వచ్చే వరద నీరు లాలాపేట వరకు సత్తి రెడ్డి నగర్ నుండి తార్నాక లక్ష్మీనగర్ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టడం. చెరువుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం. ఈ అంశాలన్నింటిపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి.కర్ణన్ సాను కూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, చర్యలు చేపట్టాలనిసూచించారు. ఈ సమావేశం మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు మరింత గతి పెడుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి...



**తహశీల్దార్ అబ్దుల్ మన్నన్**

**చిన్న శంకరంపేట**

**జూన్ 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సును స్థానిక తహసిల్దార్ మన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించారు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలు రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మన్నన్ మాట్లాడుతూ చిన్న శంకరంపేట మండలంలోని 17 రెవెన్యూ గ్రామాలకు గాను 12 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి చేయడం జరిగిందని, మండల వ్యాప్తంగా 1103 దరఖాస్తులు రావడం జరిగిందని వాటన్నింటిని పరిశీలించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు, మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి మాట్లాడుతూ దరణి పోర్టల్ ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఒకరి పేరు మీద ఉన్న భూమి మరొకరి పేరు మీద రావడంతో గ్రామాల్లో గొడవలు కూడా బాగా జరిగేవనీ అలాంటి సమస్యలు లేకుండా ఉండేందుకు భూ భారతి రెవెన్యూ చట్టం ద్వారా రైతులకు ఇబ్బందులు కలగకుండా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి తీసుకోవడం జరుగుతుందని, దీని ద్వారా భూ సమస్యలు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పథకం తేవడం జరిగిందని ఆయన తెలిపారు, భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు తమ దరఖాస్తులను అందించి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చిరంజీవి తో పాటు రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం..



**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా (మన వార్తా ప్రతినిధి):**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్.బి.గితే ఐపీఎస్ తెలిపారు. సోమవారం రోజున నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు,ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## అనుమతులు లేని పాఠశాలలను మూసి వేయాలి



**లిభీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్...**

**వేములవాడ జూన్ 16 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలు మూసివేయాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ లు రాజన్న సిరిసిల్ల విద్యాధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల ప్రైవేటు పాఠశాల పుట్టుకస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలకు తోక పేర్లు, ఒలంపియాడ్, కాన్సెప్ట్ డిజి ,సీబీఎస్సీ ,టెక్నో వంటి పేర్లను తగిలించుకొని విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు వ్యాపారమే ధ్యేయంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఎంఇఓ ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు పుస్తకాలను వేల రూపాయలకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టు ఉండడం బాధాకరమని, వెంటనే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలను అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని డిమాండు చేశారు.లేని పక్షంలో లో అనుమతులు లేని పాఠశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టు తమని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో నాయకులు హరీష్ . రంజిత్,విజయ్ ,తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జూన్ 16 (మన వార్త ప్రతినిధి):**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్,జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ,భూ రికార్డులు సర్వే, విద్యుత్,మున్సిపల్,విద్య, పోలీస్,సాగునీటిపారుదల,ఆర్ అండ్ బి,ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్,వైద్య ఆరోగ్య,కుడా, ఉపాధి కల్పన,వ్యవసాయ శాఖ, మైన్స్, కోశాధికారి,తదితర శాఖలకు సంబంధించి 145 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను,హనుమకొండ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ కె. నారాయణ,సిపిఓ సత్యనారాయణ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం జాయింట్ సెక్రెటరీ మల్లేశంకు అభినందనలు



**మల్యాల, జూన్ 16( మన వార్త ప్రతినిధి )**

మల్యాల మండలం మున్నూరు కాపు సంఘ సంయుక్త కార్యదర్శిగా నియమితులైన గాండ్ల మల్లేశంను స్థానిక కుల సభ్యులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువులతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్నూరు కాపుల అభ్యున్నతికి తోడ్పడాలని పలువురు ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో జనగాం రాములు, ఒడ్నాల నారాయణ, బొట్ల ప్రసాద్, ముకుందు గంగాధర్, కరభూజ చక్రంగౌడ్, జనగాం స్వామి, వంగలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బీసిఎఫ్ జిల్లా అధ్యక్షులుగా తిరుపతయ్య ఎన్నిక



**- బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నరాములునియామక పత్రం అందజేత**

**దేవరకద్ర ప్రతినిధి,జూన్16(మన వార్త జి.రవికుమార్)**

వెనుకబడిన కులాల సమాఖ్య (బీసీఎఫ్)రాష్ట్ర అధ్యక్షులు నాగనమోనీ చెన్న రాములు ముదిరాజ్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీసీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా తిరుపతయ్య యాదవ్ (ఎల్ఐసి అడ్వైజర్) ను ఎన్నిక చేసి నియామక పత్రాన్ని అందజేశారు.జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గుంటి కురుమూర్తిని ప్రమోట్ చేస్తూ వెనుకబడిన కులాల సమాఖ్య బిసిఎఫ్ అనుబంధ సంస్థ అయినా బీసీ విద్యార్థి ఫెడరేషన్ (బీసీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. బీసీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన కురుమూర్తికి ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రంలో బీసీ విద్యార్థి ఫెడరేషన్ బలోపేతం చేయాలని అన్ని విద్యాసంస్థల్లో బీసీఎస్ఎఫ్ కమిటీలను వేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన పెలివిల్ల తిరుపతయ్య యాదవ్ ను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ వనపర్తి జిల్లాలో బీసీఎఫ్ ను మరింత బలోపేతం చేస్తూ బీసీ ఉద్యమాన్ని ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తూ బీసీల సమస్యలపై కృషి చేస్తూ బీసీల డిమాండ్లను సాధించేందుకు కోసం 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.బిసిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య యాదవ్ మాట్లాడుతూ నన్ను నమ్మి వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా నియమించి నాపైన మరింత బాధ్యతను పెంచినందుకు చిన్న రాములు కు కృతజ్ఞతలు తెలియజేశారు.వనపర్తి జిల్లాలో బీసీలను ప్రతి గ్రామాల తిరిగి చైతన్యం చేస్తానని రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీసీ అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీటీసీ రామన్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవంతు గౌడ్,రాష్ట్ర స్టూడెంట్స్ వింగ్ (బీసీసఎఫ్) అధ్యక్షులు కురుమూర్తి రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ కార్యదర్శి బహుజన రమేష్ ,బీసీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ ,బి సి ఎఫ్ అనుబంధ మహిళా సంఘం మహాజన మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జానంపేట లీలావతి పాల్గొన్నారు .

## కేటీఆర్‌కు మద్దతుగా మల్కాజిగిరి, మేడ్చల్ నుంచి తెలంగాణ భవన్‌కు నేతల ర్యాలీ..



**మల్కాజిగిరి జిల్లా, జూన్ 16 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని):**

భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు ముదిరాయి. ఫార్ములా ఈ అంశానికి సంబంధించి తాజాగా ఏసీబీ నోటీసులు జారీ చేయడంతో కేటీఆర్ సోమవారం విచారణకు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ కి సంఘీభావం తెలిపేందుకు మేడ్చల్, మల్కాజిగిరి నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు, అభిమానులు తెలంగాణ భవన్‌కు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి. సబిత అనిల్ కిషోర్,ఎంఎంఆర్ యూత్ వింగ్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ. "ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న కేటీఆర్ ని కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల ద్వారా లక్ష్యంగా చేసుకుంటోంది. కానీ ఇలాంటి కుట్రలు బీఆర్ఎస్ పార్టీని వెనక్కి తిప్పలేవు. ప్రజల సంపూర్ణ మద్దతుతో కేటీఆర్ వెంటే అండగా నిలబడతాము" అని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ పరిసరాలు కేటీఆర్ మద్దతుదారుల నినాదాలతో హోరెత్తాయి.

## బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




**వేములవాడ జూన్ 16 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

**వేములవాడ:** బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో శ్రీ బాలాంబిక సేవ సదనం లో ఘనంగా ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అనంద రెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మకుమారి అక్కయ్యలు యోగ యొక్క విశిష్టత ప్రాముఖ్యత గురించి ప్రస్తుత సమాజంలో యోగ కు ఉన్న ఆవశ్యకత గురించి వివరంగా తెలియజేశారు యోగా చేయడం వలన మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాని ఒక భాగంగా చేర్చుకోవాలని బ్రహ్మకుమారి అక్కయ్యలు తెలియజేశారు అలాగే బ్రహ్మకుమారిస్ సెంటర్లలో ఉచిత రాజయోగ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అందరు యోగ నేర్చుకొని సంపూర్ణ ఆరోగ్యం పొందాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బ్రహ్మకుమారి,కుమారులు పాల్గొన్నారు

## షేర్ పల్లి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించిన ఉపాధ్యాయులు...



**నార్సింగి జూన్ 16**

**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండలం శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గంగుబాయి హాజరయ్యారు. పురోహితులతో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థుల చేత అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో బడి ఈడు పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ, ఏకరూప దుస్తులు పంపిణీ, మంచి పౌష్టికాహారం, ఉత్తమ ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేయడం జరుగుతుందని, అలాగే కంప్యూటర్ల ద్వారా ఆర్టిఫిషియల్, ఇంటిలిజెన్స్, తరగతులు బోధించడం చెప్పడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని అన్నారు. తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగాబాయ్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు శివకృష్ణ, రాజు, జగన్నాథం, యాదగిరి, సీఆర్పీ శాంతి కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి ని కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల జిల్లా: జూన్ 16 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరి బాధ్యతలు స్వీకరించి, ఈ రోజు డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో తనకు కేటాయించిన చాంబర్ లో ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు స్వీకరించిన గౌరవ రాష్ట్ర మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి ని కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

## లిప్రైవేట్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీని జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి..



**టి యు డబ్ల్యూ జే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్**

**కలక్టర్ ఆదేశాలతో సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాధికారిలి**

**ఉత్తర్వుల కాపీని టీయూడబ్ల్యూజే %ఎ% 143 యూనియన్ కు అందజేసిన డీఈవో..**

**మేడ్చల్ మల్కాజ్గిరి జూన్ 16 జిల్లా ప్రతినిధి అంతోని**

: 2025 – 26 విద్యా సంవత్సరానికి గాను జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్ ఎయిడెడ్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (%ఎ%-143) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ప్రధాన కార్యదర్శి ఉద్దండ వెంకట్ లు కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యం లో యూనియన్ నేతలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కలెక్టర్ స్పందించి సర్క్యులర్ జారీ చేయాలని డీఈఓ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు అమరేందర్ మాట్లాడుతూ.గత పది సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలల నుండి 50 శాతం స్కూల్ ఫీజు రాయితీ కల్పిస్తున్నామని, ఈ ఏడాది కూడా జిల్లా కలెక్టర్ కు చేసిన ప్రాతినిధ్యం మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్లకు సర్కులర్ ఉత్తలు జారీ చేయడమే గాక ఫీజు రాయితీ అమలు పరిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీని జర్నలిస్టు ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నాగేంద్ర బాబు,శ్రీరాములు,కిషోర్,నవీన్ చారి,రఘు, అరుణ్,శ్రీధర్,బుచ్చిరెడ్డి మజీద్ తదితరులు పాల్గొన్నారు.


## నారుమడికి గడ్డి మందు పిచికారి చేశారని పోలీసులకు ఫిర్యాదు..



**శంకరపట్నం:జూన్16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలోని గుడాటిపల్లి గ్రామానికి చెందిన అన్నాడి తిరుపతి రెడ్డి అనే రైతుకు చెందిన 3 ఎకరాల వరి నారుమల్లో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారి చేయడంతో కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో బాధిత రైతు సోమవారం పిర్యాదు చేశాడు.గడ్డి మందు పిచికారి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను సదరు రైతు వేడుకున్నారు.

## రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన మోషన్ కాలేజీ విద్యార్థి



**హనుమకొండ జూన్16(మనవార్త ప్రతినిధి):**సోమవారం విడుదల చేసిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో హన్మకొండలోని రాజస్థాన్ కోటాకు సంబందించిన మోషన్ జూనియర్ కాలేజీ విద్యార్థిని ఒల్లోజి హరిహారిణి (2538118220) బైపీసీ మొదటి సంవత్సరం ఫలితాలలో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించినట్లు మోషన్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ర్యాంక్ సాధించిన విద్యార్థిని,ఈ విజయం కోసం కృషి చేసిన అధ్యాపకులకు,ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సింగరేణి ప్రైవేట్ కాన్వేయన్స్ డ్రైవర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 16( మనవార్త ప్రతినిధి)**
సింగరేణి ప్రైవేటు కన్వేయన్స్ డ్రైవర్స్ యూనియన్ కార్పొరేట్ కమిటీని- ఏఐటియుసి కి అనుబంధంగా సోమవారం నాడు ఎన్నుకోవడం జరిగింది. సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాపర్ ల సమక్షంలో డ్రైవర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డ్రైవర్స్ యూనియన్ కార్పొరేట్ కమిటీ అధ్యక్షులుగా జై మధు కుమార్, కార్యదర్శిగా ఈ ప్రవీణ్ లో ఎన్నిక కాగా ఉ పాధ్యక్షులుగా ఏ లక్ష్మీనారాయణ,విష్ణు, సహాయ కార్యదర్శిగా రంజిత్, ధనరాజ్,లు ఎన్నిక కాగా కోశాధికారిగా కే శ్రీనివాస్ ఎన్నికైనారు. కమిటీ సభ్యులుగా భవాని ప్రసాద్. యూసఫ్, వంశీ ల ను ఎన్నుకొన్నారు. డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గుర్తింపు కార్మిక సంఘం- ఏఐటియుసి సహకారంతో భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి అందర్నీ కలుపుకొని ఐక్య పోరాటాలను చేయాలని నిర్ణయించుకున్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు. డ్రైవర్స్ యూనియన్ చేయబోయే కార్యక్రమాలకు డ్రైవర్లు అందరూ చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు.

## ఈ కలెక్టర్ ఎంతో మందికి స్ఫూర్తి..




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 16. జూన్ ( మన వార్త ప్రతినిధి)**
కొత్తగూడెం కలెక్టర్గా జితేష్ వి. పాటిల్ ఇవాల్టితో ఏడాది పూర్తి చేసుకున్నారు. పాలనలో ఆయన తన మార్క్ చూపిస్తున్నారు. భూగర్భ జలాలు పెరిగేలా ఆయన చేసిన కృషికి కేంద్రం అవార్డు ఇవ్వనుంది. కొత్తగూడెం మైనింగ్ కాలేజీని యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా మార్చడంలో జితేశ్ చేసిన కృషి ఎంతో ఉంది. తన భార్యను పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి, అక్కడే ప్రసవం జరిగేలా చూసి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు..

## ఇంటి పై కప్పు తొలగించిన మనవడు



**– పోలీసులను ఆశ్రయించిన వృద్ధ జంట..**

**శంకరపట్నం:జూన్16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామంలో ఇంటి పై కప్పును మనవడు తొలగించాడని వృద్ధ జంట పోలీసులను ఆశ్రయించిన సంఘటన సోమవారం వెలుగు చూసింది. శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల కొమురమ్మ,కనుకయ్య లకు ముగ్గురు కుమారులు ఉండగా పెద్ద కుమారుడు గణేష్ చనిపోయాడు. మిగతా ఇద్దరు కుమారులు హైదరాబాద్ లో ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగం చేస్తున్నారు. కాగా కొమురమ్మ కనుకయ్య లు రాజాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్నారు. వృద్ధాప్యంలో ఉన్న కనుకయ్య కొమురమ్మలకు తోడుండాల్సిన మనవడు అవేం పట్టకుండా గత వారం రోజులుగా వీరిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని వీరి మనుమడు ఉదయ్,పెద్ద కోడలు లక్ష్మి లు కలిసి వారం రోజుల క్రితం ఇంటి పై కప్పును తొలగించగా,సోమవారం ఇంటి గోడను కూడా కూల్చివేయడంతో కేశవపట్నం పోలీసులను ఆశ్రయించారు. ముదిమి వయస్సులో చేరదీయాల్సిన పెద్ద కోడలు , మనవడు ఉండేందుకు గూడు లేకుండా ఇంటి పై కప్పు తొలగించి ఇంటి గోడలు కూల్చి వేయడంతో గ్రామంలో చుట్టుపక్కల వారి ఇళ్లల్లో తలదాచుకునే పరిస్థితి ఏర్పడిందని గోడు వెళ్లబోసుకున్నారు. కాగా రాజాపూర్ గ్రామానికి చేరుకుని ఇంటి పై కప్పు తొలగించి గోడలు కూల్చివేసిన ఘటనపై బ్లూకోట్ పోలీసులు వివరాలు సేకరించారు.

## ఎస్సారెస్పీ కాలువ పూడ్చివేతపై డీఈ విచారణ...



**శంకరపట్నం:జూన్16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో ఎస్సారెస్పీ ఉపకాల్వ పూడ్చివేతపై సోమవారం డీఈ కవిత విచారణ చేపట్టారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని ఆడెపు నర్సయ్య అనే రైతు ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈ కవిత క్షేత్రస్థాయిలో పూడ్చిన కాలువను సోమవారం పరిశీలించారు. కాగా ఉప కాలువ మధ్యలో కొంతమంది రైతులు పూడ్చివేయగా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేందుకు కాలువలో పూడ్చిన మట్టిని వెంటనే తొలగించాలని రైతులకు సూచించారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



**–మండల బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్..**

**ఇల్లంతకుంట జూన్ 16 (మన వార్త ప్రతినిధి):**
రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి,స్థానిక సంస్థలు నిర్వహించాలని మండల బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీలు,మండల,జిల్లా పరిషత్తు ఎన్నికల్లో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టపరమైన రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయాలని,శతాబ్దాల క్రితమే కుల గణన వచ్చిందని,ప్రస్తుతం రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా బీసీలను పావులాగా వాడుకుంటున్నారని ఆరోపించారు. స్వాతంత్రం నుంచి పాలకవర్గాలతో బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పార్టీ పరంగా కాదు,చట్టబద్ధంగా శాస్త్రీయంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి



**–పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా..**

**వేములవాడ , జూన్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
ప్రత్యేక మంత్రుల సమావేశంలో ముఖ్యమంత్రి బీసీల సంక్షేమంకై పలు కీలక నిర్ణయాలు గైకోనాలని విజ్ఞప్తి త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఎన్నికలు జరపాలి అంతరించి పోతున్న బీసీ కుల చేతి వృత్తులవల్ల చితికి పోతున్న బీసీల బ్రతుకుల భాగుకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అధిక నిధులు కేటాయించాలి,జాబ్ క్యాలెండర్ ఊహల్లోనే కాకుండా,ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు ఉద్యోగాలు కల్పించాలివిద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించి, జ్యోతిబా పూలే విదేశీ విద్యా నిధి పథకం కోటా పెంచి,రాజీవ్ యువవికాసం పథకంలో ఎంపికైన వారికి నిధులు విడుదల చేయాలి.

## రాజన్న ను దర్శించుకున్న ఎస్సి ఎస్టీ సంక్షేమ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వేములవాడ , జూన్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు. స్వామి వారికి కోడెమొక్కు చెల్లించుకొన్న అనంతరం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కల్యాణ మండపం లో మంత్రి ,విప్ లకు ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించిన అనంతరం ఆలయ ఈఓ రాధ బాయ్ శేష్ వస్త్రం అందించి లడ్డుప్రసాదం తో పాటుగా స్వామి వారి చిత్రపటం ను అందజేశారు.

## రూరల్ సీఐ సుధాకర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించిన ఎమ్మార్పీఎస్ సతీష్




**జగిత్యాల: జూన్ 16 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**
జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన సీఐ సుధాకర్ ను ఎమ్మార్పీఎస్ నేతలు నక్క సతీష్ మాదిగ,బొల్లె అనిల్ మాదిగ, జగిత్యాల నియోజకవర్గ కో ఇంచార్జి పొడేటి సునీల్ లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో సమస్యల గురించి వివరించారు. సుధాకర్ సానుకూలంగా స్పందించి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## నూతన వాలిబాల్ కోర్టు ప్రారంభోత్సవం



**దేవరకద్ర ప్రతినిధి,జూన్16(మన వార్త జి. రవికుమార్)**
ఉద్యోగం పదవులు చదువుతో పాటు క్రీడలు కూడా మానసిక వికాసానికి, శరీర దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని రవివర్మ,ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ఎస్. రవివర్మ,ఎస్. ప్రవీణ్ వారి సొంత ఖర్చుతో క్రీడా సామాగ్రి కాలనీ యువకులకు అందజేసి,వాలిబాల్ కోర్టు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు అలవాట్లకు పడకుండా కాలనీ యువకులకు ఏర్పాటు చేశారు. శారీరక మరియు మానసిక ఆనందాన్ని పెంపొందించుకోవడానికి వాలీబాల్ కోర్టు అని అన్నారు. క్రీడలలో గెలుపోటలు సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ ఆంజనేయులు,అడ్వకేట్ కరుణాకర్,ఉపాధ్యాయులు ఆంజనేయులు,గోపాల్ మరియు కాలనీ యువకులు,పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి



**–వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 దరఖాస్తుల స్వీకరణ...**

**–సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి...**

**–అధికారులందరూ తమ శాఖల పనుల పై దృష్టి సారించాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**
వివిధ ప్రాంతాల ప్రజల సమస్యల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమ వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 37 , జిల్లా పంచాయతీ శాఖ 8 , ట్రాన్స్ కో 3 , జిల్లా పరిషత్ 2 , జిల్లా సంక్షేమ శాఖ 2 , ఆర్.టి.సి , మున్సిపాలిటీ , ఈ.డి.యం , సర్వే ల్యాండ్స్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు , శానిటేషన్ , సీజనల్ వ్యాధులు , మిషన్ భగీరథ , అంగన్వాడీ , భూ భారతి , విద్య సంస్థలు , సంబంధిత శాఖల అధికారులందరూ తమ శాఖల పనుల పై దృష్టి సారించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ , మలేరియా , చికెన్ గునియా , వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ఉన్న మంచి నీటి ట్యాంకర్లను ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు , పాఠశాల తరగతి గదులలో ప్రతి రోజు శానిటేషన్ కొనసాగించాలన్నారు. డ్రైనేజ్ పైపులు లీకేజీ కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పాఠశాలలో త్రాగు నీరు , విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. మండలాల్లో జరుగుతున్న రెవెన్యూ భూ భారతి సదస్సులు ప్రజలు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి డాక్టర్ నిర్లక్ష్యం తో జిమ్ కోచ్ జ్ఞానేశ్వర్ మృతి

**సికింద్రాబాద్ జూన్ 16 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని** : కంటోన్మెంట్ రిసాలబజార్ కు చెందిన జ్ఞానేశ్వర్ (జిమ్ కోచ్) హఠాన్మరణం కలకలం రేపింది. చాలా రోజులుగా జిమ్ ట్రైనర్ గా పని చేస్తున్న జ్ఞానేశ్వర్, రాత్రి సమయంలో ఛాతీలో నొప్పితో బాధపడుతూ స్థానిక క్లినిక్ కు వెళ్లాడు. అయితే అక్కడ ఆర్.ఎం.పి.డాక్టర్ గ్యాస్ సమస్యగా భావించి ఇంజెక్షన్ ఇచ్చి ఇంటికిపంపించాడు. అయితే ఇంటికి వెళ్లిన కొద్ది సేపటికే జ్ఞానేశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు. ఆగ్రహానికి గురైన కుటుంబ సభ్యులు క్లినిక్ వద్ద ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఆర్.ఎం.పి డాక్టర్ ను బొల్లారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనపై విచారణ కొనసాగుతోంది.

## చేగుంటలో రైతు నేస్తం ప్రోగ్రాం నిర్వహించిన ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య



**చేగుంట జూన్ 16 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇవ్వడం హర్షనీయమని, భూసార పరీక్షలు నిర్వహించి ఏ భూమిలో ఏ పంట వేస్తే మొలకెత్తుతాయో వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి సర్వే చేయించి రైతులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు మాధవి, కళ్యాణి, భూపాల్, రేణుక, మరియు చేగుంట బిజెపి మండల అధ్యక్షులు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు, కుమ్మరి నర్సింలు, రమేష్, మేకల రమేష్, చింతాల భూపాల్, చంద్రశేఖర్ గౌడ్, హరి శంకర్, బక్క సాయి బాబా, సోమ సురేష్, రతన్, బిక్షపతి, బాహుబలి నాగరాజు, ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ రైతులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానంతో రైతు అభివృద్ధి



**రామాయంపేట జూన్ 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
రామాయంపేట మండలంలోని పలు గ్రామాలలోని రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ను అధికారులు, రైతులు, నాయకులు వీక్షించారు, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునిక సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పుడే రైతుల యొక్క ఆదాయం పెరిగే అవకాశం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి తెలిపారు నేడు రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికలలో సుమారు 3.75 లక్షల వ్యయంతో ఒక్కొక్క రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి వాటి అనుసంధాన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎండనక వాననక నిరంతరం శ్రమిస్తూ అందరికీ అన్నం పెడుతున్న రైతుల శ్రేయస్సు కోరి తెలంగాణ ప్రభుత్వం ఎన్నో పథకాలు చేపట్టిందని రైతుల అభీష్టం మేరకు త్వరలోనే కూరగాయల పండ్ల సాగు చేపట్టే విధంగా బిందు సేద్య తుంపర సేద్య పరికరాలను, వ్యవసాయంలో యాంత్రికరణ లో భాగంగా పరికరాలను అందజేయడానికి ప్రణాళికలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశించారు అదేవిధంగా, రైతులు పంటల మార్పిడి చేపట్టే విధంగా మరియు సీనియర్ రైతుల సలహాలను సూచనలు, మిగతా రైతులకు అందజేసే విధంగా ప్రతి రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించి వారి ద్వారా వారి విజ్ఞానాన్ని మిగతా రైతులకు అందించాలని అదేవిధంగా సోలార్ విద్యుత్ విరివిగా వాడే విధంగా మరియు సోలార్ పలకల ద్వారా క్షేత్రస్థాయిలో విద్యుత్ను ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందే విధంగా క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలోని రైతులకు అందజేసే విధంగా వివిధ రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేసి వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు అనుబంధ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల చేత ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించడంతో పాటుగా వారికి సాగుకు సంబంధించిన సలహాలను సందేహాలను నివృత్తి చేయడంతో పాటుగా క్షేత్రస్థాయిలోని వ్యవసాయ విస్తరణ సిబ్బందికి ఆధునిక వ్యవసాయ రంగంలో వస్తున్న అంశాలపై శిక్షణ ఇవ్వడానికి ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఎంతో ఉపయోగంగా ఉంటాయని తెలిపారు, ఈ సందర్భంగా రైతు భరోసా వానకాలానికి సంబంధించి నిధులను విడుదల చేశారు ఈ కార్యక్రమాన్ని రామయంపేట రాయలపూర్ కాత్రియాల పరిధిలోగల రామయంపేట మండల రైతులు ప్రత్యక్షంగా వీక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీనివాస్ సాయి కృష్ణ సందీప్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**-హాజరైన జిల్లా అధికారులు రైతులు.**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమంలో బాగంగా సోమవారం రోజు ఆత్మకూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న తీన్మార్ మల్లన్న , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , మత్స్య శాఖ జిల్లా అధికారి రాజారాం , మండల మాజీ జెడ్పిటిసి కొనితాల నరేందర్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం మాట్లాడిన మాటలను వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాసన్పర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం



**-వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు...**
**హసన్ పర్తి జూన్ 16(మనవార్త ప్రతినిధి)**:పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా నేడు హాసన్పర్తి మండల పరిధి లోని మడిపల్లి, అనంతసాగర్, జయగిరి, సీతంపేట, సీతానాగారం, నాగారం, సుధనపల్లి, కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లె, హరిచంద్రనాయక్ తండా, బైరానపల్లి గ్రామాల లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమిపూజ ముగ్గుపోసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు బట్టలు పెట్టి ఆశీర్వదించి నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 12వేల పైగా మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలు ఎవరికి ఒక న్యాయ పైసా ఇవ్వదు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వాళ్ళ జైలుకు పంపిస్తా అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్ల విష్ణు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, యూత్ కాంగ్రెస్ నాయకులు గొర్రె దేవేందర్, జట్టీ యుగేందర్, సౌరం చరణ్, నితిన్ రెడ్డి, పలు గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ప్రైవేట్ వ్యక్తులకు నిలయాలు



**కల్వకుర్తి.జూన్ 16 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మున్సిపల్ అధికారులకు ఇది కనిపించడం లేదాకొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ గారు కొంచెం పట్టించుకోండి కల్వకుర్తి పట్టణంలోని నాగర్ కర్నూల్ వెళ్లే రోడ్ లో అక్రమంగా వేసుకున్న షటర్లు. ఇండ్ల మాదిరిగా కట్టుకున్నారు. ఎలాగోతీయించరు. ఎందుకంటే వీళ్ల వెనకాల రాజకీయ నాయకుల హస్తముంటుంది. మన కల్వకుర్తికి దరిద్రం ఏంటి అంటే మనకు రోడ్డుకు రెండు వైపులా వెడల్పు రోడ్లు అవసరం లేదు. ఎక్కడ స్థలాలు కనిపిస్తే అక్కడ కబ్జాలే. పైగా బిల్డపు మేం బతక కూడదా? మాకు జీవనోపాధి ఎలా? ఉదాహరణ ఈ నాగర్కర్నూల్ రోడ్డు ఇక్కడ చూడండి. మన కల్వకుర్తి మున్సిపాలిటీ నిర్లక్ష్యానికి ఏకంగా హైవే రోడ్డుపై ఇటుకలు పెట్టి ఏకంగా ఇల్లే కట్టుకున్నారు. షెటర్లు కట్టుకున్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ నుండి ఒకసారి వెళ్లి విచారిస్తే చాలావరకు కిరాయిలకు ఇచ్చిన షట్టర్లే. కనీసం కట్టుకున్న వాడు ఉంటాడు అంటే అది లేదు 3000 నుండి 6000 ప్రైవేట్ వ్యక్తులు కిరాయిలు వసూలు చేసుకొనిబతుకుతున్నారు. మరి మన కల్వకుర్తి మున్సిపాలిటీకి ఈ విషయం తెలియదా? తెలిసినా రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల పట్టించుకోవడం లేదా? కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ మీరేనా పట్టించుకోండి.

## భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**జమ్మికుంట, జూన్ 16 ( మన వార్త ప్రతినిధి):**
భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి అని భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మండల తహసిల్దార్ తెలిపారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో సోమవారం తహసిల్దార్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో వివిధ భూ సమస్యలపై గ్రామ రైతుల వద్ద నుండి 242 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ,శంకర్, ఎం పీ ఓ లు,సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మక్తమాదారంలో సొంత డబ్బులతో శ్రీనివాస్ గౌడ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం



**జూన్ 16.మనవార్త ప్రతినిధి**
**-మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభం..**
**-సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నుఅభినందించిన దశరథ్ నాయక్..**
కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామంలో సొంత డబ్బులతో 100 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శ్రీకారం చుట్టిన గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అభినందించారు. తన సొంత డబ్బులతో గ్రామానికి చేస్తున్న సేవలను కొనిఆడారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను తన చేతుల మీదుగా ప్రారంభించారు. కోట్ల ఆస్తి ఉన్న గ్రామం కోసం రూపాయ ఖర్చు పెట్టని వారు ఎందరో ఉన్నారని తనకు ఉన్నదాంట్లో గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం తన కొంత సేవలు అందిస్తున్న శ్రీనివాస్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు రవీందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మంజుల చంద్రమౌళి మాజీ ఉపసర్పంచ్ గణేష్ వార్డు సభ్యులు మహేందర్ గౌడ్ జనీల్ కుమార్ యాదగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నాయకులు కృష్ణయ్య చందు మల్లేష్ సాయిలు నరేష్ జంగయ్య రాజేందర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి

**వాజేడు జూన్ 16 మనవార్త** వాజేడు మండలంలోని పూసురు గ్రామపంచాయతిలోని నుండి ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు ఇవ్వలని,వాజేడు మండల కేంద్రంలో రేషన్ షాప్ ఉండడంతో పూసురు గ్రామనికి స్టోర్ బియ్యం తేవడానికి మూడు కిలోమీటర్లు ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారని ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమనికి పూసురు గ్రామపంచాయతిలోని కొందరు వెళ్లి దరఖాస్తు చేశారు. పూసురు గ్రామస్తులతో కలెక్టర్ దివాకర టి, ఎస్ మాట్లాడుతు అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని, పురురు గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చాడని తెలిపారు. ములుగు కలెక్టర్లో ప్రజావాణి కార్యక్రమనికి కుమ్మరి లక్ష్మి, నల్లేబోయిన అపర్ణ, జాడి బాబీ,కల్లూరి నాగలక్ష్మి, కల్లూరి సమ్మక్క, కాల్వచర్ల సారక్క,కవిరి రాంబాబు, కవిరి రంగబాబు,జనగాం లక్ష్మణరావు,బడిష రమణ,కోరం రామదేవి,తోలేం లలిత, తోలేం లక్ష్మి,నల్లేబోయిన వరలక్ష్మి, జంబూల సంధ్య, జంబూల సౌజన్య, జంబూల నాగమణి, జంబూల సమ్మక్క, ముపిరి లక్ష్మి, జంబూల లక్ష్మి, ఇండ్ల రమాదేవి, నల్లేబోయిన రమాదేవి, సింగ మధనమ్మ,జాలేటి సంధ్యారాణి,జంబూల లక్ష్మి వెళ్లరు.

# లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి పెట్టాలి



**రైతు నేస్తం కార్యక్రమంతో రైతులతో సీఎం ముఖాముఖి....**
**సంవత్సరన్నర కాలంలో రైతుల సంక్షేమానికి 70 వేల కోట్ల కేటాయింపు**
**9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ**
**రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలి**
**రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్ హాజరు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాసుకుంట రైతు వేదికలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అదనపు కలెక్టర్ భాస్కరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్య మంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి , విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని , గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని , సన్న రకం ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందన్నారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని , 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామన్నారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి.జూన్ 16 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోనినిరుపేద ఆర్యవైశ్యులకు గృహ నిర్మాణాన్ని చేపట్టినఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.కల్వకుర్తి ప్రాంతానికి చెందిన ఇద్దరు నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రెండుకుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడమే కానీ నిరుపేదలకు ఎలాంటి సేవలు చేయడం లేదని తలకొండపల్లి మాజీ జడ్పిటిసి మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన సొంత డబ్బులతో ఆర్యవైశ్యులకు ఇండ్లు కట్టించడం ఎంతో గొప్ప విషయం అని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, కనుక సత్యం,అల్లుడు కృష్ణ.కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పూరి రమేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండూరు కృష్ణయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సంబు తరుణ్, కోశాధికారి గుండ్ల రేవంత్, సంఘం నాయకులు గందె రవి, బచ్చు మురళి,రాము, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చక్కపల్లి సెక్టారు వట్టెంల



**వేములవాడ జూన్ 16 ( మన వార్త ప్రతినిధి కట్కూరి ప్రశాంత్)**

వేములవాడ రూరల్ వట్టెంలా గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు కార్యక్రమంలో బాగంగా అక్షరభ్యాసం చేయించడం జరిగింది దీనికి దాతలు బొల్లం కమలాకర్ రెడ్డి రమ్యలు స్లేట్స్, పిన్సిల్స్ పిల్లలకు బహూకరించడం జరిగింది. 8 మంది పిల్లలని కొత్తగా అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వట్టెంలా గ్రామ కార్యదర్శి కృష్ణ మోహన్ స్కూల్ హెచ్ఎం టీచర్ ఉమా అంగన్వాడి టీచర్ ఏం.జ్యోతి భాగ్య ఐకెపి వివో లు తల్లులు పిల్లలు ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గ భవాని ఉత్సవాల్లో పాల్గున సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల రాజి రెడ్డి

**చేగుంట జూన్ 15 ( మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా, చేగుంట మండలం, మృగశిర కార్తెను పురస్కరించుకొని చేగుంట మండల పరిధిలోని చందాయ్ పేట గ్రామంలో వెలిసిన దుర్గ భవాని ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం లింగమయ్య దగ్గర చాకలి పోతరాజు, గావు పట్టడం., అనంతరం దుర్గామాత ఆలయం వద్ద జోగిని స్వరూప భవిష్యవాణి, మాలపూత రాజు ద్వారా గావు రంగప్రవేశం, పొలిమేర చుట్టూ సరువు గంప,తీయడం జరిగింది, అనంతరం ఆలయం వద్ద కొండూరు విజయ కుమార్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, ఉదయం నుండి శ్రీ రేణుక, దుర్గమ్మ అమ్మవారికి అత్యంత సుందరంగా వివిధ పుష్పాలతో, అలంకరణ, విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు జరిగాయని తెలిపారు. అనంతరం అమ్మ వారిని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి,లు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, వీరిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు ,ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**జమ్మికుంట, జూన్ 16( మన వార్త ప్రతినిధి):**

జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు సోమవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి తనిఖీ లో భాగంగా ఫార్మసీ రూమ్, ల్యాబ్ మరియు రికార్డులను పరిశీలించారు.ఎన్ సి డి సీ క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలి అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలి,లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలి క్యాంపులు నిర్వహించి రక్త నమూనాలు సేకరించాలి,అవసరం అనుకున్న వారికి ఎక్సరే తీయించాలి,ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం శుక్ర వారం తప్పనిసరిగా నిర్వహించాలని అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని,జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని,వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద ప్రజలకు అవగాహన కల్పించాలని,సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందనిఏ బీ హెచ్ ఏ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని సిబ్బందికి సూచించారు.ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ , హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం,ఫార్మసిస్ట్ శ్రీధర్,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో క్రీడా పాఠశాల ప్రవేశ పోటీలు



**చేగుంట జూన్ 16 (ప్రజా శంఖారావం)**

చేగుంట మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ హైదరాబాదులోని హాకింపేటలో గల తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల నందు ప్రవేశ పోటీలకు, నాలుగవ తరగతి చదువుతున్న బాలురు బాలికలకు క్రీడా పాఠశాల ప్రవేశ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, దీనిలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు వయస్సు 8 సంవత్సరాలు తేదీ 1/8/2016 నుండి 31/8/2017 మధ్యన పుట్టిన విద్యార్థిని, విద్యార్థులు అందరూ అర్హులు అని తెలిపారు. ఈ పోటీలు తేదీ 18/6/2025 రోజున జడ్పీహెచ్ఎస్ వడియారం పాఠశాలలో నిర్వహిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి నీరజ తెలిపారు. సంప్రదించవలసిన నెంబర్లు జి శారద పిడి 9390013150, ఎస్ నాగరాజు పిడి 9866546563, డి శంకర్ పి ఈ టి 9849852022, జి బాలరాజు పిఈటి 7569765311.

# రైతు నేస్తం వీడియో కాన్ఫిరెన్స్ లో పాల్గొన్న అధికారులు



**చిన్న శంకరం పేట జూన్ 16 (మన వార్త ప్రతినిధి నరేందర్)**చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతు నేస్తం వీడియో కన్ఫరన్స్ లో, మండల అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్ష కాలానికి సంబంధించిన రైతు భరోసా, పెట్టుబడి సాయం దృష్ట్య రైతులతో అన్ని రైతు వేదికలా ద్వారా జిల్లా, మండల అధికారులతోమాట్లాడారు. నాణ్యత విషయంలో కట్టడం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనుల్లో వేగవంతం పెంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, విస్తరణ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, ఆవుల గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తోపాటు రైతులు పాల్గొన్నారు.

# సిఎం వీడియో కాన్ఫరెన్స్ వీక్షించిన అధికారులు,రైతులు..



**జమ్మికుంట, జూన్ 16( మన వార్త ప్రతినిధి):**
**-జమ్మికుంట మండల పరిధిలోకి తనుగుల, వావిలాల...**

రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవము కార్యక్రమం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని తనుగుల, వావిలాల రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం రైతులతో కలిసి వీక్షించారు. రైతులు ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించే శాస్త్రవేత్తలు అందించే సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి భీమేష్, ఏఈఓ అర్చన, వావిలాల గ్రామ పంచాయతీ కార్యదర్శి రాము, మాజీ ఎంపీటీసీ మహేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి జాను, రైతులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**-ఘనంగా సీతారామచంద్ర స్వామి..ఉమా మహేశ్వర.. వాసవి మాత..మహా గణపతిల కళ్యాణ మహొూత్సవాలు.**
**-కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ.**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఠాగూర్ రోడ్డు గంజ్ ఏరియాలో గల ఆర్యవైశ్య శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 27 వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం రోజు శ్రీ సీతారామచంద్ర స్వామి , శ్రీ ఉమామహేశ్వరరావు స్వామి , మహాగణపతి , శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి మరియు నవగ్రహ దేవాలయంలో 27వ వార్షిక బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సోమవారం రోజు ఉదయం 8 గంటలకు విశ్వేశ్వర పూజ , స్వాస్తీ పుణ్యహావాచనము , రక్షాబంధనం , 8:30 లకు మండపారాధన , నవ కలశ స్వపనము , విశేషాలంకారములు , 10 గంటలకు అగ్ని ప్రతిష్ఠ , దేవతామూర్తుల మూలమంత్ర హవనము , పూర్ణాహుతి , 11 గంటలకు సహస్రనామార్చనలు , 11:35 లకు శ్రీ సీతా రామచంద్ర స్వామి , శ్రీ ఉమామహేశ్వర స్వామి శాంతి , కళ్యాణ మహొూత్సవములు , ఆశీర్వచనము , తీర్థ ప్రసాదాల పంపిణీ. మధ్యాహ్నం 12 గంటలకు మహా నైవేద్యము , హారతి , మంత్ర పుష్పము , తీర్థ ప్రసాద పంపిణీ కార్యక్రమం ఉంటున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.